అల్లరి

ALLARI

చెప్పుకోండి

- ఇద్దరు అక్కా చెల్లెల్లు. ప్రపంచం మొత్తం తిరిగి చూసినా.. ఒకరినొకరు చూసుకోలేరు?

  - కళ్లు

- అన్నదమ్ములు ఇద్దరు. అన్న ఎంతదూరం పోతే.. తమ్ముడు కూడా అంతే దూరం పోతాడు?

  - కాళ్లు

పెద్దల మాట

మిమ్మల్ని ప్రేమించే వ్యక్తికి.. మిమ్మల్ని దండించే అధికారం కూడా ఉంటుంది.

- రవీంద్రనాథ్ ఠాగూర్

టంగ్ ట్విస్టర్స్

I thought
I thought
of thinking of
thanking you

రంగులేయండి



చుక్కల ఆధారంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.

అమర్చండి

E R O B O T T E

బొమ్మ ఆధారంగా అక్షరాలను సరైన క్రమంలో అమర్చండి.

మీకు తెలుసా?

మన జాతీయ పక్షి నెమలి. నీలం రంగులో మెరిసిపోతూ ఉంటుంది. అయితే, ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో ఎన్నో రకాల నెమళ్లు ఉన్నాయి. ఒక్క భారత్‌లో మాత్రమే.. నీలంరంగు నెమళ్లతోపాటు తెల్లవీ కనిపిస్తాయి. జన్యుమార్పుల కారణంగా కొన్ని తెల్లగా ఉంటాయి. పుట్టినప్పుడు పసుపు వర్ణంలో ఉండే ఈ నెమళ్లు.. పెరిగేకొద్దీ తెల్లగా మారుతాయి.

పద్యం - భావం

పెద్దలు విచ్చేసినచో
బద్ధకముననైన దుష్ట పద్ధతి నైనన్,
హద్దెఱిగి లేవకున్నన్
మొద్దువలెం జూతు రతని ముద్దు కుమారా!

తాత్పర్యం: మీ దగ్గరికి ఎవరైనా పెద్దలు వచ్చినపుడు వారికి మర్యాదనిస్తూ లేచి నిల్చోవాలి. సోమరితనం వల్లకానీ, దుర్మార్గవృత్తితో కానీ అలా చేయకుంటే.. వారు మిమ్మల్ని ఓ మొద్దులా చూస్తారేగానీ, మీరొక ప్రాణమున్న మనిషిగా మాత్రం గుర్తించరు.

బెంగాలీ కథ

లచ్చ

గోపాల్‌బంద్ దినాము పొద్దుగాల లేవంగనే కచేరికి పోవుడు షురూజేషిండు. గిదంత పక్కింటి పాషా రోజూ సూడవట్టిండు. ఒకనాడు ఉండవట్టలేక.. ''ఇగో గోపాల్.. దినామూ రాజు కచేరికి వోతున్నవు గదా! ఎంత సంపాయించినవు?'' అంట అడిగిండు. దానికి గోపాల్‌బంద్.. ''అవు పాషా! అచ్చే నెల అత్తె లచ్చ అయితయి'' అంట జెప్పిండు. ''అట్లనా..? ఎట్లెట్లిచ్చిండ్లు?'' అంట మల్లడిగిండు పాషా. దానికి గోపాల్‌బంద్.. ''ఏం లేదు! అయిదు నెల్ల కింద రాజాసాబ్ ఒక టాకా ఇచ్చిండు. నాలుగు నెల్లకెల్లి 'సున్న'! అంటె.. ఏమియ్యలేదు. అచ్చేనెల సుత ఒక సున్నా అత్తది. మొదలిచ్చిన ఒకటి, ఈ ఐదు సున్నాలు గలిపితే లచ్చ అయితయి!'' అంట జెప్పిండు. గా ముచ్చటిన్న పాషాకు నవ్వాల్నో.. ఏడ్వాల్నో తెల్వక జుట్టు వీక్కున్నడు.